రూ.కోట్ల నిధులతో నవ నందిగామ రూపకల్పన



జగనన్న వాక్‌వేపై వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జోగి రమేష్, విప్ ఉదయభాను, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్



స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ-జగనన్న వాక్‌వేను పరిశీలిస్తున్న విప్ ఉదయభాను, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్ తదితరులు

- పట్టణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి జోగి రమేష్, విప్ ఉదయభాను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు
- మురుగుకాల్వపై వాక్‌వే నిర్మాణం అత్యద్భుతమని ప్రశంసించిన మంత్రి, విప్

నందిగామ టౌన్: నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సోదరులు కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పట్టణ స్వరూపాన్నే మార్చివేసి నవ నందిగామకు రూపకల్పన చేస్తున్నారని, నందిగామను అభివృద్ధి పథంలో పరుగెత్తిస్తున్నారని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. నందిగామ పట్టణంలోని పలు అభివృద్ధి పనులను శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్‌లతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ రూ.60 లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్, జగనన్న వాక్ వే, ఓపెన్ జిమ్ అత్యద్భుతమన్నారు. నిరుపేదలు శుభ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా రూ.22 లక్షలతో కార్పొరేట్ స్థాయి ఫంక్షన్ హాళ్ల మాదిరిగా బాబూ జగ్జీవన్‌రామ్ భవనాన్ని ఆధునీకీకరించటం హర్షణీయమన్నారు. పట్టణంలో గత మూడు దశాబ్దాలుగా జరగనంత అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో జగన్‌మోహనరావు, అరుణకుమార్‌లు చేసి చూపించారని కొనియాడారు.

ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డుకుంటున్నాయన్నారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు ఆలోచించాలన్నారు. పేదల పక్షాన నిలిచే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికలలో జగన్‌మోహనరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని మంత్రి జోగి రమేష్ కోరారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ మురుగు కాల్వపై నిర్మించిన జగనన్న వాక్‌వే ఆశ్చర్యాన్ని కలిగించిందని అన్నారు.

భవిష్యత్తు అవసరాల దృష్ట్యా అడుగులు

భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరికీ కనీస వసతులు కల్పించటం పూర్తి స్థాయిలో విద్య, వైద్యం అందించటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు అన్నారు. డ్రైనేజీ నిర్మాణంలో పరిసర ప్రాంత ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. నందిగామలో షాదీఖానా ఆవశ్యకతను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్సీ అరుణకుమార్ తెలిపారు. త్వరలోనే షాదీఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, షేక్ కరిముల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పాకాలపాటి కిరణ్, ఒర్సు లక్ష్మి, కౌన్సిలర్ షేక్ యాకుబ్ అలీ, కేడీసీసీబీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఆవుల రమేష్‌బాబు, వేమా సురేష్‌బాబు, కందుల నాగేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీడీ ఆవిష్కరణ.. టీషర్టుల అందజేత..

నందిగామటౌన్: స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్‌ల ఆధ్వర్యంలో నందిగామలో జరుగుతున్న అభివద్ధి పనులకు సంబంధించి ప్రత్యేకంగా తయారు చేయించిన పాటల సీడీని ఎమ్మెల్యే జగన్‌మోహనరావుతో కలిసి మంత్రి జోగి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. రానున్న ఎన్నికలలో మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. అనంతరం స్టేజ్‌పై నృత్య, కోలాట ప్రదర్శన చేసిన చిన్నారులకు టీ షర్టులను అందజేశారు. అంతకుముందు జగనన్న వాక్‌వేపై ఏర్పాటు చేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్, ఓపెన్ జిమ్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పాటల సీడీ రూపకర్త షేక్ కరిముల్లా, కౌన్సిల్ సభ్యుడు షేక్ యాకుబ్ అలీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి జోగి రమేష్, విప్ ఉదయభాను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కేశినేని నానికి ఉదయభాను అభినందనలు

జగ్గయ్యపేటఅర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపీ కేశినేని నాని పేరును ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలోని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే ఉదయభాను కేశినేని నానిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు.



విజయవాడలో ఎంపీ కేశినేని నానిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విప్ ఉదయభాను

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ఆర్డీఓ సాయిబాబు

నందిగామ: సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ పి.సాయి బాబు హెచ్చరించారు. డివిజన్ పరిధిలో కోడిపందేలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో కోడిపందేలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు.కోడిపందేలు జరగకుండా ఉండేలా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఏసీపీ జనార్దన్ నాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జూదాలను కఠినంగా నియంత్రించాలి

పెనుగంచిప్రోలు: జూదాలను కఠినంగా నియంత్రించాలని తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌తో పాటు ఎస్ఐ సీహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, కోడి పందేలు, గుండాట, జూదం తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హర్షసాయి, పశువైద్యాధికారి అనిల్, ఏఓ సిద్దారెడ్డి, గ్రామ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక క్రీడలు నిర్వహిస్తే చర్యలు

వీరులపాడు: సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడి పందేలు తదితర అసాంఘిక క్రీడలు నిర్వహిస్తే సహించేది లేదని ఎస్ఐ మహాలక్ష్మణుడు హెచ్చరించారు. మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా, అసాంఘిక క్రీడలు నిర్వహిస్తున్నా 94407 96458 నంబరుకు సమాచారం అందించాలని కోరారు.

ఘనంగా పల్లకి సేవా కార్యక్రమం



నందిగామ: పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 27వ రోజు శుక్రవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గోదా సమేత శ్రీ కృష్ణమూర్తి స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమం జరిగింది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో మేడికొండూరు హనుమంతరావు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను శుక్రవారం రాత్రి ఎంపీపీ కోటేరు లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు మేడికొండూరు రవికుమార్, నందకుమార్, గ్రామ ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, మద్దూరి యజ్ఞనారాయణ శాస్త్రి, మోహనరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆత్మీయ సమ్మేళనం



పెనుగంచిప్రోలు: స్థానిక మునేరు అవతల గార్డెన్స్‌లో శుక్రవారం పాము, పాముల ఇంటిపేరిట కుటుంబీకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 గ్రామాల నుంచి సుమారుగా 1500 మంది కుటుంబీకులు ఒక చోట కలుసుకుని ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటుతున్న క్రీడాకారులు



పెనుగంచిప్రోలు: ఆడుదాం..ఆంధ్రా క్రీడా పోటీల్లో గ్రామీణ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. స్థానిక చైతన్య స్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం ఖోఖో పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. అనిగండ్లపాడు, తోటచర్ల, వెంకటాపురం గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఖోఖో పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హర్షసాయి, ఏవో సిద్ధారెడ్డి, పీడీ వేగినేటి వెంకటరమణ, బాబూప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమర్థంగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి

పెనుగంచిప్రోలు: గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామస్థాయి ప్రణాళికను సమర్థంగా ఏర్పాటు చేసుకోవాలని ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమం(జీపీడీపీ)పై శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌లకు విధులు, నిధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీలకు వచ్చే జనరల్ ఫండ్, ఇతర పథకాల ద్వారా వచ్చే నిధులు ఎలా ఖర్చు చేయాలనే దానిపై కూడా అవగాహన ఉండాలన్నారు. అనంతరం అధికారులు గ్రామ స్థాయి ప్రణాళిక తయారీపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో హర్షసాయి, ఏవో సిద్ధారెడ్డి, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, పీఆర్ ఏఈ సుందరరామయ్య, ఏపీవో తిరుపతయ్య, నీతి అయోగ్ కో-ఆర్డినేటర్ సందీప్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నో పార్కింగ్‌లో వాహనాలకు పోలీస్ లాక్



నందిగామ: రోజురోజుకీ నందిగామ పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికమవుతున్న నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేశారు. కొందరు వాహన చోదకులు వారి వాహనాలను ఇష్టానుసారంగా రద్దీగా ఉండే రహదారులలో కూడా పార్క్ చేసి నిర్లక్ష్యంగా వెళ్లిపోతున్నారు. దీనిని నివారించడానికి ట్రాఫిక్ పోలీసులు కొద్దిరోజులుగా నో పార్కింగ్ ప్లేస్‌లో నిలుపుదల చేసిన వాహనాలకు పోలీసు లాక్ వేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వాహన చోదకులను అదుపులో పెట్టేందుకే ఈ తరహా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐ హనీష్ తెలిపారు. ప్రతి వాహన చోదకుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

పెనుగంచిప్రోలులో రూ.కోటితో పార్క్ ఏర్పాటు

ప్రభుత్వ విప్ ఉదయభాను

పెనుగంచిప్రోలు: పవిత్ర పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలులో కోటి రూపాయలతో చెరువు కట్ట వద్ద పార్క్ ఏర్పాటు చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఆయన శుక్రవారం పార్క్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని శ్రీతిరుపతమ్మ వారి ఆలయాన్ని రూ.14 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, రూ.2.18 కోట్లతో మునేరు అవతల నుంచి గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ వరకు పైపులైన్ నిర్మాణం, రూ.30 లక్షలతో నూతన ఓవర్‌హెడ్ ట్యాంక్, రూ.20 లక్షలతో వాటర్ స్టోరేజ్ ట్యాంక్, రూ.45 లక్షలతో తూర్పు బజారున సచివాలయ భవన నిర్మాణం జరుగుతున్నాయన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేల్పుల రవికుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.



పార్క్ నిర్మాణ పనులపై గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడితో మాట్లాడుతున్న విప్ ఉదయభాను

యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

జగ్గయ్యపేట అర్బన్: యువతకు స్ఫూర్తిప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న వివేకానంద విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ నేతలతో కలిసి వెంకటకృష్ణ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, పార్టీ వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షుడు చారుగుండ్ల కొండ, పార్టీ నేతలు కొత్తా పురుషోత్తం, బస్టాండ్ ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గోలి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న వివేకానంద విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు కీసర రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి యర్రమాజు రఘునాథ్, నాయకులు చిట్టూరి సైదాబాబు, ధనుంజయవర్మ, రేవూరి జగన్, వడేఘర్ రాజారామకృష్ణ వర్మ తదితరులు పాల్గొన్నారు.



పేటలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్

గ్రామాల్లో డూడూ బసవన్నల సందడి



పరిటాల అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో కోటాలం ఆడుతున్న విద్యార్థినులు



పేటలో హరిదాసుకు బియ్యం అందజేస్తున్న మహిళ

జగ్గయ్యపేట: గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. అమ్మవారికి దండం పెట్టు అంటూ డూడూ బసవన్నలు గ్రామాలు, పట్టణాల్లో బసవన్నలు సందడి చేస్తున్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే బసవన్నలను ఇంటింటికీ తీసుకువెళ్లి ఆడిస్తున్నారు. ఇంటి యజమాని ఇచ్చే కానుకలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో చూసినా డూడూ బసవన్నలు, హరిదాసుల కీర్తనలు సందడి చేస్తున్నాయి. డూడూ బసవన్నల విన్యాసాలను చిన్నారులు, ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. బసవన్నలను ఆడిస్తుండగా యజమానులు కూడా బసవన్నల యజమానులను తమ వంతుగా కానుకలు ఇస్తున్నారు. సంక్రాంతి పండుగకు తమకు ఆదరణ బాగా ఉందని, యజమానులు తమను ఆప్యాయంగా పలుకరిస్తూ తమ వంతుగా కానుకలు ఇస్తున్నారని హుజూర్‌నగర్‌కు చెందిన బసవన్న యజమాని గంగయ్య తెలిపారు.

అమ్రితసాయిలో సంక్రాంతి సంబరాలు

కంచికచర్ల: మండలంలోని పరిటాల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో రంగవల్లులు, మెహందీ, గాలిపటాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, కోటాలం ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కె.రామ్మోహన్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తేజ డీవీఆర్ కళాశాలలో...

నందిగామ: పట్టణంలోని తేజ డీవీఆర్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రంగవల్లులు, సంప్రదాయ వస్త్రాలంకరణ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం గంగిరెద్దుల విన్యాసాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆళ్ల రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫాస్టాగ్ పుణ్యమా అని సజావుగా ట్రాఫిక్

కీసర(కంచికచర్ల): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఇతర రాష్ట్రాలలో నివసించే ఆంధ్ర ప్రాంత ప్రజలు శుక్రవారం కార్లు, ఇతర వాహనాలలో పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు బయలుదేరారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని కంచికచర్ల మండలంలోని కీసర టోల్‌ప్లాజా వద్ద ప్లాజా నిర్వాహకులు ఐదు కౌంటర్లు ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఫాస్టాగ్ సిస్టం ఉండటంతో వాహనాలన్నీ ఆగకుండా వెళుతున్నాయి. గత రెండు రోజుల నుంచి 15వేల వాహనాలు వచ్చాయని ప్లాజా మేనేజర్ జయ ప్రకాష్ తెలిపారు. ప్లాజా వద్ద వాహనాలు నిలబడకుండా ఉండేందుకు ఫాస్టాగ్ ఏర్పాటు చేయటంతో వాహనాలు తక్కువ సమయంలోనే తరలివెళ్లుతున్నాయని మేనేజర్ తెలిపారు.



సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

పెనుగంచిప్రోలు: సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండవ విడత శుక్రవారం స్థానిక సచివాలయం-3 పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగనన్న వైద్య రంగంలో నూతన ఒరవడిని సృష్టించారన్నారు. పేద ప్రజలకు పైసా ఖర్చు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటి వద్దకే వైద్యం అందించే చర్యలు చేపట్టారన్నారు. అనంతరం రోగులకు మెడికల్ కిట్లు అందజేశారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నీతి అయోగ్ కో-ఆర్డినేటర్ సందీప్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, వైద్యులు పి.ఇందిర, స్నిగ్ధశ్రీ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న సర్పంచ్ పద్మకుమారి

జీపీడీపీ శిక్షణ తరగతులు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితర ప్రజా ప్రతినిధులకు జీపీడీపీ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17, 18 తేదీలలో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

17 మద్యం సీసాలు స్వాధీనం

జగ్గయ్యపేటఅర్బన్: తెలంగాణకు చెందిన 17 మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తుండటంతో పట్టణ పోలీసులు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ జానకీరామ్ శుక్రవారం తెలిపారు. స్థానిక కోదాడ రోడ్‌లోని మార్కెట్ యార్డు వద్ద పట్టణ పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా గోటే శ్రీనివాసరావు అనే వ్యక్తి వద్ద 17 మద్యం సీసాలు ఉండటంతో అతనిని అదుపులోకి తీసుకుని, మద్యం సీసాలతో పాటు, బైకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గోటే శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

120 మద్యం సీసాలు పట్టివేత



కంచికచర్ల: అక్రమంగా మద్యం తరలించినా, విక్రయించినా కేసు నమోదుచేసి జైలుకు పంపుతామని నందిగామ రూరల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్ హెచ్చరించారు. మండలంలోని మోగులూరు గ్రామానికి చెందిన నల్లజర్ల వేణు బెల్టుషాపు నిర్వహించి అక్రమంగా మద్యంను విక్రయిస్తుండగా శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేణు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యాన్ని తీసుకువచ్చి విక్రయిస్తున్నాడని, అతని వద్ద 120 మద్యం సీసాలు పట్టుకున్నామని తెలిపారు. వేణుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని, శనివారం నందిగామ కోర్టులో హాజరుపర్చుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ పీవీఎస్ సుబ్రహ్మణ్యం, కానిస్టేబుల్ అశోక్ తదితరులున్నారు.